

ఖమ్మం బ్యూరో,
కెరటం న్యూస్:

ఆయన రాత్రికి రాత్రే లీడర్ కాలేదు.. రాత్రీ పగలూ మట్టిలో పని చేసి ఎన్నో కష్టాల తర్వాత మకుటాన్ని ధరించారు.. "పదవి" ఆయనకు కనిపించే మకుటమైతే సౌమ్యత, వినయత ఆయనలో ఒదిగి ఉండే కనిపించని మకుటాలు.. ఈపాటికే ఆయనెవరో అర్థమై ఉంటుంది..! ఆయనే ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు.. తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా పురుడు-పోసుకుని బీఆర్ఎస్‌లో తిరుగులేని నేతగా ఎదిగారు నామా.. అందర్నీ కలుపుకుపోయే గొప్ప వ్యక్తిత్వంతో రాజకీయాల్లో మచ్చలేని నేతగా రాణిస్తూ వస్తున్నారు.. ఈ లక్షణాలే జిల్లాలో వివాదరహి తుడుగా పేరున్న ఆయనకు ఈ పార్లమెంట్ ఎన్నికల వేళ బోలెడంత మైలేజీ తెచ్చిపెడుతోంది..



# వేయి నోళ్ల ఆ నామమే!

## సౌమ్యత, వినయత ఆయనకు మకుటాలు

### ఏ పార్టీలో ఉన్నా.. అందర్నీ కలుపుకుపోయే వ్యక్తిత్వం..
### కక్ష సాధింపు రాజకీయాలకు మొదట్నుంచీ దూరం..
### అందుకే అందరివాడు నామకు పెరుగుతున్న ఆదరణ



రైతు బిడ్డగా, నీతి, నిజాయితీ, మానవత్వానికి, సామాజిక సంఘ సేవలకు ప్రతిరూపంగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తించబడి ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలచేత గొప్ప పేరు తెచ్చుకున్న బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు ఎన్నికల ప్రచారంలో ప్రజలు అడుగడుగునా జన నీరాజనాలతో బ్రహ్మ రథం పడుతున్నారు. రెండు సార్లు ఎంపీగా నిరంతరం ప్రజల కోసం తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సేవలకు తోడు తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్టు ద్వారా చేస్తున్న సామాజిక సేవల నేపథ్యంలో నామ అందరివాడుగా కీర్తించబడుతూ ఖమ్మం జిల్లా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. నాడు టీడీపీ అధినేత, అన్న ఎన్టీఆర్ పిలుపుతో, చంద్రబాబు

మిగతా 2లో..






# వేయి నోళ్ల ఆ నామమే!

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు స్ఫూర్తితో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నామ తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో పార్టీ మారాల్సి వచ్చినప్పటికీ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి విధేయుడిగా నాడు చంద్రబాబుతో, నేడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుండడంతో ఆయనకు ఈ ఎన్నికల్లో భాగా కలిసొచ్చే అంశంగా మారింది. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని చెప్పిన అన్న స్వర్గీయ ఎన్టీఆర్ మాటలను ఆదర్శంగా తీసుకున్న బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేసిన నామ నాగేశ్వరరావు 2009 లోక్సభ ఎన్నికల్లో ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజల అభిమానంతో ఖమ్మం ఎంపీగా సంచలన విజయాన్ని నమోదు చేసుకుని టీడీపీ పార్లమెంటరీ నేతగా వచ్చిన అవకాశంతో ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టడంతో టీడీపీ పార్లమెంటరీ నేతగా ఉన్నప్పటికీ బిల్లుపై తొలి సంతకం చేసి పార్లమెంట్లో ఆమోదింప చేయడం ద్వారా ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో తన ప్రాతినిధ్యాన్ని చాటుకున్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రాభివృద్ధి, ఖమ్మం జిల్లా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించేందుకు బీఆర్ఎస్లో చేరిన నామ 2019 లోక్సభ ఎన్నికల్లో మరోసారి ఖమ్మం ఎంపీగా గెలుపొంది బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఆశీస్సులతో వారి మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ నేతగా రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు, హక్కుల వాటాల సాధనలో కీలక పాత్రపోషించారు. కేంద్రం ప్రవేశ పెట్టిన రైతు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ ఢల్లీ వేధికగా, రాష్ట్రంలో పోరాటాలు నిర్వహించి చట్టాలను ఉపసంహరింపచేయడంతో నామ నాగేశ్వరరావు కీలక పాత్రను పోషించారు. తెలంగాణా రాష్ట్ర రైతాంగం పండిరచిన ధాన్యం కొనుగోళ్లు జరిగే విధంగా పార్లమెంట్లో కొట్లాడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిసాధించారు. నీతి నిజాయితీలు, మానవత్వం విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే నామ నాగేశ్వరరావు ఒకవైపు దేశ కోసం, మరోవైపు రాష్ట్రం కోసం పోరాటం నిర్వహిస్తూనే ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అందరివాడుగా, గొప్ప నాయకుడుగా నామ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఎన్నికల ప్రచారంలో నామ నాగేశ్వరరావుకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ జన నీరాజనాలు అందిస్తుండడం గమనార్హం.





## నామ మార్కు ప్రగతి పనులు ఇవే..!

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో రైతు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపనున్నారు. ఖమ్మంలో ప్రకాష్ నగర్ వద్ద మున్నేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం. జిల్లాలో ఎంపీ కోటా కింద 1,20,000 మందికి గ్యాస్ కనెక్షన్ల మంజూరు. పీఎంజీఎస్వై పథకం కింద రూ. 206 కోట్లతో 187 రోడ్లు, 11 వంతెనల నిర్మాణం చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 1118 సీసీ రోడ్లు, డ్రైనేజీలు, 143 మెటల్ రోడ్ల నిర్మాణం. ఎల్ డబ్ల్యూఈ పథకం కింద రూ.536కోట్లతో ప్రగతి పనులు పూర్తి చేశారు. ఖమ్మం పట్టణ ప్రజల మంచినీటి సరఫరాకు రూ.74కోట్లు మంజూరు చేయించి పూర్తి చేశారు. ఖమ్మం సారథీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ ం. పార్లమెంట్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయించిన గొప్ప ఘనత నామా సాధించారు. ఖమ్మం, ఉత్తరాఖండ్ వరదల్లో నామ నాగేశ్వరరావు తనదైన రీతిలో సహాయ కార్యక్రమాలు చేపట్టారు. బాబ్లీ ప్రాజెక్టు కోసం పోరాడి లాఠీదెబ్బలు తిన్నారు. తెలంగాణ ఏర్పాటుకు నామ ఫస్ట్ ఓటు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో రాజీలేని పోరాటం. అవినీతి ఎరగని మచ్చ లేని నాయకుడిగా సేవలు, ఖమ్మం ప్రజల సంక్షేమమే పరమావధిగా కార్యక్రమాలు. గిరిజనుల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాల అమలు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేశారు. ఎస్సీల సంక్షేమానికి నామ బాటలు వేశారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రూ.123.72కోట్లతో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో రోడ్ల నిర్మాణ పనులు, రూ.158 కోట్లతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 3,439 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.

## నామ ముత్తయ్య ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు..

ఖమ్మం ఉమ్మడి జిల్లాలో, రాష్ట్రంలో నామ ముత్తయ్య ట్రస్టు ఆధ్వర్యంలో నామ నాగేశ్వరరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కోట్లాది రూపాయలు తన సొంత నిధులతో మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు ల్యాప్టాప్ల పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. నామ ముత్తయ్య ట్రస్టు ద్వారా జాబ్మేళాలు నిర్వహించి వేలాది దేశంలోనే ఆదర్శ ఎంపీగా పార్లమెంటులో నామ ఖమ్మం వాణిని వినిపించారు. పదేళ్లలో 690 ప్రశ్నలు సంధించడంతో పాటు పలు అంశాలపై పార్లమెంటులో మాట్లాడారు. కేంద్ర మంత్రులకు ఎంపీ నామ వందలాది లేఖలు రాయడంతో పాటు కేంద్ర నిధుల కోసం కేంద్ర మంత్రులను కలిసి పథకాలు మంజూరు చేయించారు. మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా, నిరుపేద రోగులకు ఆర్థిక సహాయం అందించారు. వందలాది దేవాలయాలు, చర్చిలు, మసీదుల నిర్మాణానికి గ్రానైట్, ఆర్థికసా యం, లక్షకు పైగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేసి కార్మిక పక్షపాతిగా నిరూపించుకున్నారు. వరదలు, కరోనా సమయంలో ప్రజలకు నేనున్నానంటూ సహాయ కార్యక్రమాలు చేశారు. అగ్ని ప్రమాదాల్లో బాధితులను ఆదుకోవడం, క్యాన్సర్ రోగులకు వైద్య చికిత్సలు,

ఇలా పలు సేవా కార్యక్రమాలు చేసి నామ సహాయానికి చిరునామాగా నిలిచారు.

## షుగర్ ఫ్యాక్టరీతో రైతులకు అండగా ఆదుకుంటున్న ఘనత!

పాలేరు షుగర్ ఫ్యాక్టరీ ద్వారా చెరుకు రైతులకు అండగా ఉండి వారి పంట కొనుగోలు చేయించడంతో పాటు వెంటనే చెల్లింపులు చేయిస్తూ వారికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఫ్యాక్టరీని నడిపించే పరిస్థితి లేకున్నా ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ఫ్యాక్టరీని రైతుల శ్రేయస్సు దృష్ట్యా తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్యల సారథ్యంలో, నిరంతరం తన స్వీయ పర్యవేక్షణలో నడిపిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ గొప్ప నాయకుడిగా సేవలు అందిస్తున్నారు.

## రూ.36కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులతో అభివృద్ధి పనులు

ఖమ్మం పూర్వ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పదేళ్లలో తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేశారు. పదేళ్లలో రూ. 36 కోట్లతో గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, అంగన్వాడీలు, పాఠశాలలు, ప్రాథమిక వైద్య కేంద్రాలకు ప్రహరీ గోడల నిర్మాణాన్ని చేపట్టడంతో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 6 అంబులెన్సులు అందజేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలో రూ.11.107 కోట్ల నిధులతో పలు జాతీయ రహదారులను నామ నాగేశ్వరరావు మంజూరు చేయించారు. సూర్యాపేట – ఖమ్మం, ఖమ్మం – కురవి, కోదాడ – ఖమ్మం, వరంగల్ – ఖమ్మం, ఖమ్మం – అశ్వారావుపేట జాతీయ రహదారులను నిర్మించారు. కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, నేషనల్ హైవేస్ ఆథారిటీ ఆఫ్ ఇండియాక సపలు లేఖలు రాసి జాతీయ రహదారుల నిర్మాణానికి నామ నిధులు మంజూరు చేయించారు.

## కొత్తగూడెం-కొవ్వూరు కొత్త రైల్వేలైన్ నిర్మాణం..

ఖమ్మం జిల్లాలో పదేళ్లలో వేలాది కోట్ల రూపాయలతో రైల్వే రంగాభివృద్ధి పనులు మంజూరు చేయించారు. దశాబ్దాలుగా పెండిరగ్లో ఉన్న కొత్తగూడెం-కొవ్వూరు రైల్వేలైన్ నిర్మాణానికి రూ.704 కోట్లను నామ మంజూరు చేయించారు. సింగరేణి సహకారంతో రైల్వేశాఖ కొత్తగూడెం – సత్తుపల్లి రైల్వే లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయించారు. అమృత్ భారత్ స్కీం కింద ఖమ్మం, మధిర, కొత్తగూడెం రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఆరియూబీల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించారు. జిల్లాలోని రైల్వే స్టేషన్లలో రూ.11.26 కోట్లతో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించా రు. ఖమ్మంలో చెన్నై-జోధ్పూర్, గంగా కావేరి సూపర్ ఫాస్ట్రైన్స్ రైళ్ళకు ఖమ్మంలో స్టాప్ ఏర్పాటు చేశారు. చిన్న వ్యాపారులు 60 వేల మందికి ఇజ్జత్ రైల్వే పాసులు జారీ చేశారు.

## నామ గెలుపు ఖాయమంటున్న టీడీపీ, బీఆర్ఎస్ శ్రేణులు..

గతంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ ఈ పార్ల మెంట్ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు గెలుపు ఖాయమనే రీతిలో టీడీపీ, బీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజల నుండి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎన్ని కల ప్రచారంలో నామ నాగేశ్వరరావు ఉత్సాహంతో ప్రసంగి స్తున్నారు. నామ ప్రచారపర్వం జోరుగా సాగుతుండడంతో పాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు నామాకు సహకరి స్తుండడం, ఇటీవల టీడీపీ కార్యాలయానికి వెళ్లిన నామకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేయడం తెలిసిందే. జిల్లాలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగల శక్తి కల్గిన తెలుగుదేశం పార్టీ నామ నాగేశ్వర రావుకు అండగా నిలవడం, బీఆర్ఎస్కు బలమైన ఓటు బ్యాంకు ఉండడం, అన్ని వర్గాల ప్రజల సహకారం నామకు లభిస్తుండడంతో నామ గెలుపు ఉత్సాహంతో ప్రచారం నిర్వహిస్తున్నారు.

అభివృద్ధి, సేవా కార్యక్రమాలు అందరినీ పలుకరించే గొప్ప మనస్తత్వం, మానవత్వాన్ని ప్రదర్శించే గుణం నేపథ్యంలో నామ నాగేశ్వరరావుకు ప్రస్తుతం జరుగుతున్న తన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాధరణ విశేషంగా కలిసి రానుంది. పార్టీ ఏదైనప ్పటికీ నామ అందరివాడు అనే బ్రాండ్ ఇమేజ్ను సొంతం చేసుకోవడంతో స్థానికుడైన నామాను ప్రజలు ఆదరిం చి అక్కున చేర్చుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజలకు అండగా ఉండే నాయకుడు నామ అనే బ్రాండ్ ఆయనకు ఈ ఎన్నికల్లో వరంగా మారనుంది. నామ గెలుపు ఖాయమనే అభిప్రాయాలు వస్తుండడంతో ప్రత్యర్థి పార్టీలు పరుగులు పెడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నామ ఖమ్మంలో ఎంపీగా గెలుపొందడం చాలా సునాయాసమనే అభిప్రాయాలు ప్రజల్లో వినిపిస్తుండడం గమనార్హం.

## ఎంపీగా పదేళ్లలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో వేలకోట్ల అభివృద్ధి..

ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు రెండు పర్యాయాలు... పదేళ్ల కాలంలో పూర్వ ఖమ్మం జిల్లా రూపురేఖలు మార్చారు. ఖమ్మం ఎంపీగా ప్రజలు కల్పించిన అవకాశాన్ని ఎంపీ నామ జిల్లా ప్రజల ప్రగతి, అభ్యున్నతికోసం వినియోగించి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దారు. పదేళ్లలో వేల కోట్ల నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తెప్పించి ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో నిలిపారు. రోడ్లు, వంతెనలు, రైల్వే లైన్లు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. ఎంపీగా, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నామ నీతి, నిజాయితీగా పని చేస్తూ దేశంలోనే ఆదర్శ ఎంపీగా నిలిచారు. ఖమ్మం ప్రజలు, తెలంగాణ వాణిని పార్లమెంటులో వినిపించి సమస్యలను పరిష్కరించారు. నిరుద్యోగులకు జాబ్మేళాల ద్వారా ఉపాధి బాట చూపించి, నామ ముత్తయ్య ట్రస్టు, బసవతారక క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్టుల ఆధ్వర్యంలో రోగులు, ఆపన్నులకు ఎన్నోన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఎంపీ నామ పదేళ్ల ప్రోగ్రెస్ రిపోర్టును చూసి ఖమ్మం ప్రగతి కోసం మరోసారి నామను ఎంపీగా ఖమ్మం పార్లమెంటు స్థానం నుండి గెలిపించి డిల్లీకి పంపించాలనే లక్ష్యంతో ఈ ఎన్నికల ప్రచారం ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పడుతుండడం విశేషం.









